
గోవింద్‌తండాలో ప్రచారంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

## తండాలను అభివృద్ధి చేసిన ఘనత బీఆర్‌ఎస్‌దే

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి
- బొమ్మలరామారం మండలంలో ఎన్నికల ప్రచారం

బొమ్మలరామారం, నవంబర్ 22 : గిరిజన తండాలను అభివృద్ధి చేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మర్యాల, గోవింద్‌తండా, సోలీపేట, తిమ్మాపురం, జలాల్‌పూర్, బొమ్మలరామారంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమ సమయంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం గిరిజన తండాలను పంచాయతీలుగా మార్చి, నూతన భవనాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు కరెంట్ ఎలా ఉండేదో ఇప్పుడు ఎలా ఉందో ప్రజలు ఆలోచన చేయాలని సూచించారు. కొండపోచమ్మ ప్రాజెక్ట్ ద్వారా మండలంలోని తిమ్మాపూర్ చెరువుకు గోదావరి జలాలను అందించినది ఘనత బీఆర్‌ఎస్‌దేని చెప్పారు. కాంగ్రెస్ హాయంలో ఆలేరులో అభివృద్ధి శూన్యమన్నారు. మూడోసారి బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించి మరింత అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పోలగాని వెంకటేశ్, పీఏసీఎస్ చైర్మన్ గూదె బాల నర్సింహ, మండల సెక్రటరీ జనరల్ గుర్రాల లక్ష్మారెడ్డి, సర్పంచులు పూడూరి నవీన్‌గౌడ్, పల్లె ఇందిర, సంగిశెట్టి వెంకటేశ్, జూపల్లి భరత్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

మోటకొండూర్, నవంబర్ 22 : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఐఏఎస్ అధికారి, ఎన్నికల పరిశీలకుడు మహేశ్వరన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఓటింగ్ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట తాసీల్దార్ శాంతిలాల్, ఎంపీడీఓ వీరస్వామి, ఎస్‌ఐ తేజంరెడ్డి పాల్గొన్నారు.




# బీఆర్‌ఎస్ సర్కారులోనే రాష్ట్రం సుభిక్షం

- కాంగ్రెస్ ఓటేస్తే కటిక చీకట్లు
- ఇచ్చిన మాట ప్రకారం గుండాలను యాదాద్రి జిల్లాలో కలిపాం
- నియోజకవర్గంలో మొదటగా గుండాలకే కాళేశ్వరం జలాలు
- మరోసారి ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా
- ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి


గుండాల : రామారంలో ప్రచారంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

గుండాల, నవంబర్ 22 : కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే రాష్ట్రం కటిక చీకట్లోకి వెళ్తుందని, మోసపోతే గోస పడుతామని బీఆర్‌ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అనంతారం, సుద్దాల, బ్రాహ్మణపల్లి, రామారం, నూనెగూడెం, గంగాపురం, మరిపడిగ, మాసాన్‌పల్లి, సీతారాంపురం, వెల్మజాల, కొమ్మాయిపల్లి, బురుజుబావిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆగం చేసేందుకే కాంగ్రెస్ నాయకులు ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. కర్ణాటక రాష్ట్ర ప్రజలు వారిని నమ్మి ఓటేస్తే రైతులకు కరెంటు ఇవ్వకుండా నానా ఇబ్బందులు పెడుతున్నారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిషలు శ్రమించి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వివరించారు. ఇచ్చిన మాట ప్రకారం గుండాల మండలాన్ని జనగామ నుంచి యాదాద్రిభువనగిరి జిల్లాలో కలిపామన్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న మండలానికి దేవాదుల కాల్వల ద్వారా కాళేశ్వరం జలాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలోనే మొదటగా సాగు జలాలు గుండాల మండలానికి అందాయని గుర్తు చేశారు. డిసెంబర్ 3 తర్వాత ప్రజలకు రేషన్ షాపుల ద్వార సన్న బియ్యం, తెల్లరేషన్ కార్డుదారులకు రూ.5 లక్షల జీవిత బీమా కల్పించనున్నట్లు తెలిపారు. సబ్బండ వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు సీఎం కేసీఆర్ అన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఎండీ ఖలీల్, సెక్రటరీ జనరల్ సంగి వేణుగోపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మందడి రామకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, బీఆర్‌ఎస్ లీగల్ సెల్ రాష్ట్ర నాయకుడు ఎంఏ రహీం, జిల్లా నాయకులు గార్లపాటి సోమిరెడ్డి, గడ్డమీది పాండరి, కోలుకొండ రాములు, పబ్బూరి సుధాకర్, దుడుక ఉప్పలయ్య, బాల్‌రెడ్డి, సర్పంచులు గూడ ఉపేంద్రరవీందర్, బండారు సంధ్యాశ్రీనివాస్, గాయత్రి, రమేశ్, దార సైదులు, దుంపల శ్రీనివాస్, మలిపెద్ది మాధవి, సంగి బాలకృష్ణ, విజితారెడ్డి, రాధిక, అబ్బులు, ఎంపీటీసీలు బొంగు శ్రీశైలం, కవిత, సుశీల, నాయకులు మెగులాల్, చిన్నపరెడ్డి, మమత, చెన్నారెడ్డి, అన్వర్, రంగారెడ్డి, యాదగిరి, శ్రీనివాస్, రమేశ్, కాశయ్య, లింగస్వామి, కూనగళ్ల గణేశ్, పాండు, ప్రమోద్, యువజన విభాగం నాయకులు రంజిత్‌రెడ్డి, మహోదయ్, మధు, కొమ్మగళ్ల దయాకర్, వంగూరి అనిల్, కారుపోతుల సాయి, కందుకూరి చందు పాల్గొన్నారు.


ప్రచార ర్యాలీలో పాల్గొన్న ప్రజలు

# యాదవుల సంక్షేమానికి బీఆర్‌ఎస్ కృషి

- లక్ష్మీనరసింహుడి దయతో గొంగిడి సునీత గెలుపు ఖాయం
- రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్
- తుర్కపల్లిలో యాదవుల ఆత్మీయ సమ్మేళనం


మాట్లాడుతున్న గొర్రెలు, మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్, వేదికపై డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

తుర్కపల్లి, నవంబర్ 22 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దయతో బీఆర్‌ఎస్ ఆలేరు అభ్యర్థి గొంగిడి సునీత గెలుపు ఖాయమని రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలో యాదవుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. యాదవుల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ తెలంగాణకు చేసిన ద్రోహాన్ని ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. కొట్లాడి సాధించిన రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఆలేరులో పోటీలో ఉన్నది గొంగిడి సునీతమ్మ కాదని, సీఎం కేసీఆరేనని గుర్తు చేశారు. రాష్ట్రానికి సీఎంగా కేసీఆర్ రావాలంటే, ఆలేరులో గొంగిడి సునీతమ్మ మరోసారి ఎమ్మెల్యేగా గెలువాలన్నారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్‌గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పాటుపడుతున్న బీఆర్‌ఎస్ మూడోసారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీలు ఆచరణ సాధ్యం కాని హామీ లు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ వైస్ చైర్మన్ మేడబోయిన కాటంరాజు, కౌన్సిలర్ దండెబోయిన అనిల్‌యాదవ్, ఆవుల మమత, యాదవ మహాసభ నియోజకవర్గ కన్వీనర్ ఆకుల శ్రీనివాస్, సర్పంచ్ తెల్జిరి శ్రీశైలం, మాజీ ఎంపీపీ పల్లెపాటి సత్యనారాయణ, బీఆర్‌ఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు రాక్యల రమేశ్‌యాదవ్, సెక్రటరీ జనరల్ శాగర్ల పరమేశ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఐలేశ్, బీఆర్‌ఎస్ ఆలేరు మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, కూరెళ్ల సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య, సర్పంచ్ సత్యనారాయణ, మార్కెట్ డైరక్టర్ గుంటి శ్రీశైలం, రాజయ్య, బాలకృష్ణ, పాండు, సీతరాజు, సీతనారాయణ, సతీశ్ యాదవ్, శ్రీశైలంయాదవ్ పాల్గొన్నారు.

### యాదవులంతా అండగా నిలువాలి

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదవ కులస్తులంతా బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతమ్మకు అండగా నిలిచి ఆశీర్వదించాలని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి కోరారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు లేనిపోని మాటలు చెప్పి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజల ఆలోచించి ఓటు వేయాలన్నారు. ఒక్కప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో తాగు నీటి కోసం బిందెలు పట్టుకుని రోడ్లపైకి వెళ్లాల్సి ఉండేదన్నారు. బీఆర్‌ఎస్ పాలనలోనే ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు.


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న యాదవులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

WANTED
★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | చౌటుప్పల్: 9182777638